


## తులం బంగారం జాడెక్కడ..?

- శాసనమండలిలో బీఆర్ఎస్ నిరసన

5

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 27 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# భూ భారతి చట్టంతో.. రెవెన్యూ శాఖ బలోపేతం

- గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనేది ప్రభుత్వ సంకల్పం
- ఇందులో భాగంగానే 10,954 మంది గ్రామ పాలన అధికారుల నియామకం
- రెవెన్యూ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలి
- ప్రభుత్వ సహకారంతో తక్కువ సమయంలో ఎక్కువ విజయాలు సాధించాము
- రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించాం
- భూభారతి చట్టంలో తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు
- సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి



**ములుగు జిల్లా నుండి వనం నాగయ్య**

తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. నూతన చట్టంతో త్వరలోనే భూ సమస్యలకు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం దొరుకుతుందన్నారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణగా మార్చేందుకు రెవెన్యూ ఉద్యోగులు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ములుగు జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖతో



## వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను స్వాగతిస్తున్నాం...

- దీని వల్ల ఖర్చు సమయం ఆదా అవుతుంది
- అధికారులందరూ పరిపాలనపై దృష్టి పెట్టె అవకాశం ఉంది
- మిగులు డబ్బుతో అనేక ప్రాంతాలను అభివృద్ధి చేయొచ్చు
- నాయకులందరూ గ్రామ పర్యటన తప్పక చేయాలి
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

4



## ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే నెరవేర్చాలి

- రైతులకు మార్కుఫైడ్ కేంద్రాలను ప్రారంభించాలి.
- తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమంలో
- సిపిఎం డివిజన కార్యదర్శి మడిపల్లి గోపాలరావు




5

## బ్యాంకింగ్ రంగంపై ఎంపీ వద్దిరాజు సుదీర్ఘ ప్రసంగం...

- తెలంగాణలో రైతు రుణమాఫీ యాభై శాతం మందికి అందలేదని వ్యాక్య
- నాటి కేసీఆర్ పాలనలోనే రైతు సంక్షేమం అంటూ కితాబు




3

## మన పాప-మన ఇంటికి మణిదీపం... పథకాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కామేపల్లి మండలం, జాస్తిపల్లి గ్రామంలో “మన పాప మన ఇంటికి మణిదీపం” పథకాన్ని అదనపు కలెక్టర్ శ్రీజ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ శ్రీ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు ఆడపిల్లలు పుట్టిన ఇండ్లకు అధికారులు వెళ్లి శుభాకాంక్షలు తెలిపి, స్వీట్ బాక్స్ ఇచ్చి, ఆడపిల్లలు పుట్టడం అదృష్టంగా అనే భావన కల్పించాలనే లక్ష్యంతో గర్ల్ ఫ్రైడ్ పర్యటనలు ప్రభించాలని ఆదేశించడంతో ఈ పథకాన్ని ప్రారంభించినారు. కామేపల్లి మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా ఉద్యాన అధికారి యం.వి.మధుసూదన్, మండల అధికారులు పాల్గోనన్నారు.

## మద్య గేటు తెరిచినందుకు ధన్య వాదాలు:ఆర్జేసి కృష్ణ






**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం మద్య గేటు ను తెరిచి నందుకు త్రీ టౌన్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుండాల కృష్ణ, అధ్యక్షులు సన్నె ఉదయ్ ప్రతాప్ ధన్య వాదాలు తెలిపారు.ఈ మేరకు బుధవారం కమిటీ ఆధ్వర్యం లో గేటు ప్రాంతాన్ని పరిశీలించి రైల్వే ఏ.డి.ఎన్ రమేశ్ బాబు కు బొకే అందించారు.అదేవిధంగా డ్రైనేజీ సమస్య పై ఆయనతో చర్చించారు.అలాగే త్వరలో రైల్వే అధికారులతో,మున్సిపల్ కమీషనర్ తో కూడాచర్చిస్తామన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గేటు తెరవడం పట్ల ధన్య వాదాలు తెలిపారు.దీనికి కృషి చేసిన రాజ్య సభ సభ్యులు వద్దీరాజు రవిచంద్ర,కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లకు,సిపిఎం,సిపిఐ,టిడిపి, బీజేపీ నాయకులకు,ఛాంబర్ బాద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఆర్ యు బి ని నిర్మించాలని కోరారు.అప్పుడే సమస్య శాశ్వతం గా పరిష్కరించ బడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు చిన్ని కృష్ణా రావు, మెంతుల శ్రీశైలం,వ్యాపార వర్గాల బాధ్యులు కాళ్ళ పాపారావు,మన్నెం కృష్ణ,కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్, యల్లంపల్లి వెంకట్రావు,సిపిఎం నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు,యర్రా శ్రీనివాస్, బి ఆర్ ఎస్ నాయకులు కనకం భద్రయ్య,రవి నాయక్ ,పాలడుగు పాపారావు,బొజెడ్ల రామ్మోహన్ ,పెనుగొండ ఉపేందర్, వడ్డెల్లి లెనిన్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో.. రెవెన్యూ శాఖ బలోపేతం

(మొదటిపేజీ తరువాయి..)

పాటు రెవెన్యూ సేవలలో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం బ్10,954 మంది గ్రామ పాలన అధికారులను ఆప్షన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్ష, ఉద్యోగుల పోరాటానికి ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ శాఖలోకి గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలు అందించేందుకు మార్గం సుగమం అయ్యిందన్నారు. అయితే రాష్ట్రంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేం దుకు రెవెన్యూ శాఖ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ సహకారంతో తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు సాధించామని, రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్ల అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, జేసీలకు అధికారాలు ఉంటాయన్నారు. భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. జీపీవోల వలన రైతులకు గ్రామ స్థాయిలో సేవలు అందడంతో పాటు సత్వర సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే .. మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుంద న్నారు. నాడు రైతులకు, ప్రజలకు దూరాభార మైన రెవెన్యూ సేవలు త్వరలోనే గ్రామ స్థాయిలోనే అందుతాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ గారు మరియు ప్రభుత్వ పెద్దల, ఉన్నతాధికారుల అందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక



చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అనేక విజయాలు సాధించిన రెట్టించిన ఉత్సాహంతో ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు.

**తక్కువ సమయంలో ఎక్కువ విజయాలు...**

33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించడంతో పాటు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారిగా 10,954 పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలుగా లచ్చిరెడ్డి అభివర్ణించారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసింద న్నారు. ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. అలాగే రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు గతంలో కోల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలను ఆప్షన్ పద్ధతిలో తిరిగి మాతృశాఖలోకి తీసుకోవడం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సాధించిన విజయాలు అన్నారు. అలాగే పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం జరిగిందన్నారు. 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేసేందుకు శాయాశక్తుల కృషి చేస్తున్నామన్నారు. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాలను గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, జనగామ ఆర్డీవో గోపిరామ్, స్టేషన్ గన్పూర్ ఆర్డీవో వెంకన్న, హన్మకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, టీజీటీఏ సెక్రటరీ జనరల్ పూల్ సింగ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షులు పి.రాధ, టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ చిల్ల శ్రీనివాస్, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, టీజీఆర్ఎస్ఏ సీసీఎల్ఏ విభాగం అధ్యక్షులు కృష్ణ చైతన్య, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని తహశీల్దార్ లు, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీటీఏ, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీఆర్ఎస్ఏ కార్యవర్గ నేతలు ఇక్బాల్, అల్లం రాజు కుమార్, నాగేశ్వరరావు, విక్రమ్ కుమార్, విశ్వప్రసాద్, రంజిత్ కుమార్, రేణుక గిరిబాబు, సురేష్ బాబు, సమ్మయ్య, మేఘన, మమత తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జీవోస్ భవన్ లో నేడు ఇఫ్తార్ విందు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

నేడు సాయంత్రం గురువారము 5.00 ఐదు గంటలకు టీజీజేఏసీ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ భవన్లో, వీడీఓస్ కాలనీ, ఖమ్మం నందు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయబడినది. గౌరవ కలెక్టర్ గారు ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు. దీనికి ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగ అన్ని డిపార్ట్మెంట్ల ముస్లిం సోదరులందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నాం. కావున ముస్లిం మైనార్టీ ఉద్యోగ సోదరులు మరియు అన్ని ఉద్యోగ సంఘ నాయకులు హాజరు కావలసిందిగా ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు,కన్వీనర్ కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు.



# బ్యాంకింగ్ రంగంపై ఎంపీ వద్దిరాజు సుదీర్ఘ ప్రసంగం...

- తెలంగాణలో రైతు రుణమాఫీ యాభై శాతం మందికి అందలేదని వ్యాఖ్య
- నాటి కేసీఆర్ పాలనలోనే రైతు సంక్షేమం అంటూ కితాబు

**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**




బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లు-(2024) ముఖ్యమైన, నియంత్రణ వ్యవస్థను ఆధునీకరించ డానికి, బలోపేతం చేసేందుకు ప్రయత్నించే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునేదని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ప్రభుత్వాన్ని అభినందిస్తు న్నానన్నా రు. రాజ్యసభలో బుధవారం బడ్జెట్ పై జరిగిన చర్చలో పాల్గొని ఆయన ప్రసంగించారు. పాలనను మరింత మెరుగుపరచడానికి, నిబద్ధతను ప్రతిబింబించే ఈ బిల్లును ప్రవేశపెట్టడం డిపాజిర్ల రక్షణ, బ్యాంకింగ్ చట్టాలను అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా మార్చడం అవసరమన్నారు. బ్యాంకింగ్ రంగంలో దీర్ఘకాలిక సవాళ్లను పరిష్కరించే దిశగా ఈ బిల్లు ఒక ప్రగతిశీల అడుగు అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.పరిశ్రమకు మద్దతివ్వడం, ఆర్థిక సంస్థలు దృఢంగా, సమర్థవంతంగా ఉండేలా చూసుకోవడం ముఖ్యమన్నారు. ఈ బిల్లు ద్వారా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం-1934, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం- 1949, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం- 1955, 1970, 1980 నాటి బ్యాంకింగ్ కంపెనీల (అండర్‌టేకింగ్‌ల సముపార్జన మరియు బదిలీ) చట్టాల సవరణకు వీలవుతుందని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఈ సవరణలు వల్ల పాలన, కార్యాచ రణ వంటి క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందన్నారు. ఆర్బీఐ చట్టం- 1934 లోని సెక్షన్ 42 ప్రకారం నగదు నిల్వలకు పక్షం రోజులు అనేది బ్యాంకులకు సమ్మతిని సులభతరం చేసే ఆచరణాత్మక దశ అని అన్నారు.రిపోర్టింగ్ వ్యవధిని సమలేఖనం చేయడం ద్వారా క్యాలెండర్ నెలలో, ఈ సవరణ బ్యాంకింగ్ కార్యకలాపాలను క్రమబద్ధీకరిస్తుందని, నియంత్రణా విధానాలను మెరుగుపరుస్తున్నదని చెప్పారు. గణనీయమైన ఆసక్తి కోసం ప్రవేశ పరిమితిని బ్యాంకింగ్ నియంత్రణ చట్టం- 1949 లోని సెక్షన్ 5 ప్రకారం, కంపెనీకి 5 లక్షల నుండి 2 కోట్లకు పెంచడం వీలవుతుందన్నారు. ఈ మార్పు ప్రస్తుత ఆర్థిక వాస్తవాలను, ద్రవ్యోల్బణ ధోరణులను ప్రతిబింబిస్తుందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. గతంలో ఈ పరిమితి 1968లో నిర్ణయించబ డిందని, ఈ నిర్వచనాన్ని నవీకరించడం ద్వారా బిల్లు ప్రస్తుత సందర్భంలో నియంత్రణ చట్టం సంబంధితంగా, ప్రభావవంతంగా ఉండేలా చూస్తుందని ఆయన తెలిపారు. ఈ బిల్లు సహకార బ్యాంకులలో గణనీయమైన పాలన సంస్కరణలను కూడా ప్రవేశపెడుతుందన్నారు. గ్రామీణ,సెమీ-అర్బన్ ప్రాంతాలకు ఆర్థిక సేవలను ఒదించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు. బ్యాంకింగ్ నియంత్రణ చట్టంలోని సెక్షన్ 10%ూ% ప్రకారం డైరెక్టర్ల పదవీకాలం ఎనిమిది నుండి పది సంవత్సరాలకు, కేంద్ర సహకార బ్యాంకుల డైరెక్టర్లు రాష్ట్రాల బోర్డులలో పనిచేయడానికిఅనుమతించబడుతుందని పేర్కొన్నారు. ఈ మార్పులు నాయకత్వ నిర్మాణాలను బలోపేతం చేయడం, మరింత మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన అన్నారు. సహకార బ్యాంకుల మొత్తం పనితీరు, తద్వారా అవసరాలను తీర్చగల సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. సంఘాలు.సెక్షన్ల కింద నామినేషన్ నియమాలను మెరుగుపరచడం మరొక ప్రశంసనీయమైన నిబంధన అని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949లోని 45జెడ్ఏ, 45జెడ్సీ, 45జెడ్ఈ డిపాజిటర్లను అనుమతిస్తుందని ఎంపీ వద్దిరాజు వివరించారు. ఖాతాలు,లాకర్ల కోసం నలుగురు నామినీలను నియమించుకోవడానికి ఈ చట్టం ద్వారా వీలవుతుందన్నారు.ఇది మరింత సౌలభ్యాన్ని అందిస్తుందని, చట్టపరమైన స్పష్టత, డిపాజిటర్ల ఆస్తులు సమర్థవంతంగానిర్వహించబడుతున్నాయని నిర్ధారిస్తున్నదని ఎంపీ రవిచంద్ర వివరించారు.

ఈ బిల్లు సరైన దిశలో ఒక అడుగుఅయినప్పటికీ, కొన్ని ఆందోళనలు ఉన్నాయని, దాని ప్రభావవంత మైన అమలును నిర్ధారించడానికి పరిష్కరించాల్సిన సవాళ్లలో ఒకటన్నారు. నేడు బ్యాంకింగ్ రంగంలో అత్యంత ముఖ్యమైన సమస్య సైబర్ భద్రత అని ఆయన అన్నారు.వేగవంతమైన డిజిటలైజేషన్‌తో బ్యాంకింగ్ సేవల విషయంలో, సైబర్ దాడుల ముప్పు విపరీతంగా పెరగడం ఆందోళన కలిగించే విషయమన్నారు.2020, 2024 ఆర్థిక సంవత్సరా లలో దేశంలో 5.82 లక్షలకు పైగా సైబర్ మోసాలు జరిగాయని పేర్కొన్నారు.ఫలితంగా 3,207 కోట్ల నష్టం జరిగిందని,2024 ఆర్థిక సంవత్సరంలోనే సైబర్ మోసాల సంఖ్య 2.92 లక్షలుగా నమోదై 2,054 కోట్లకుపైగా నష్టాలు సంభవించాయని ఎంపీ రవిచంద్ర తెలిపారు. ఈ నష్టాలు మహారాష్ట్ర, తమిళనాడులలో ఎక్కువగా జరిగాయని చెప్పారు. ఈ నష్టాల గురించి, బలమైన ఐటీ వ్యవస్థలు, మోసాలను గుర్తించే యంత్రాల అవసరాన్ని హైలైట్ చేస్తున్నదని, డేటా గోప్యతా నిబంధనలను ఖచ్చితంగా పాటించడం ముఖ్యమని ఎంపీ వద్దిరాజు సూచించారు.ముఖ్యంగా తెలంగాణ, సైబర్ నేరాలను ఎదుర్కోవడంలో డిజిటల్ కోటగా అవతరించిందని చెప్పారు.పెరుగుతున్న సైబర్ నేరాలు పరిష్కరించడానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అనేక వినూత్న చర్యలు తీసుకున్నారని తెలిపారు. సైబర్ మోసాల ముప్పు, ఇది రోజువారీ ఫిర్యాదుల లో 40% కంటే ఎక్కువగా ఉందన్నారు. తెలం గాణలో 1930 సైబర్ నేరాల ఫిర్యాదులను పరిష్కరించే దేశంలో కాల్ సెంటర్స్ ద్వారా ఆర్థిక నేరాల కేసులకు ప్రాధాన్యత ఇవ్వడానికి ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ (%×ు=%) వ్యవస్థతో ఆటోమేటెడ్ చేయబడిందని ఎంపీ వద్దిరాజు వివరించారు. ఈ వ్యవస్థ అత్యవసర కేసులను వెంటనే పరిష్కరించేలా చూస్తుందని, ఆర్థికేతర కేసులు కూడా ఫిర్యాదులను జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌కు పంపడం జరుగుతుందన్నా రు. మన ఆర్థిక రంగం గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ,2021 నాటికి 15 ఏళ్లు పైబడిన 78% మంది ఖాతాలుకలిగి ఉన్నారని, దాదాపు 19 కోట్ల మందికి బ్యాంకు సేవలకు దూరంగా ఉన్నారని తెలిపారు.ఇది ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆందోళన కలిగిస్తున్నదన్నారు.

తెలంగాణలోని 33 జిల్లాల్లో 4 కోట్లకు పైగా జనాభా ఉందని, 14,200కుపైగా గ్రామాలు, 607 మండలాలు ఉన్నాయని ఎంపీ రవిచంద్ర తెలిపారు.కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని గొప్పగా అభివృద్ధి చేశారని,పలు ప్రాజెక్టులు నిర్మించి సాగునీరు, విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారనిచెప్పారు.రైతుబంధు,రైతుబీమా పథకాలు ప్రవేశపెట్టి రైతాంగానికి గొప్ప మేలు చేశారని ఎంపీ వద్దిరాజు వివరించారు.కేసీఆర్ సుపరిపాలనతో రాష్ట్రంలోని అన్ని రంగాలు పురోగతి సాధించాయని చెప్పారు. గ్రామీణులు బ్యాంకింగ్ సేవలను పొందడంలో సెమీ-అర్బన్ ప్రాంతాలు ఇప్పటికీ అడ్డంకులను ఎదుర్కొంటు న్నాయని ఆయన పేర్కొన్నారు.బ్యాంకింగ్ మౌలిక సదుపాయాలు, ఆర్థిక అక్షరాస్యత లేకపోవడం వలన, ఆర్థిక వ్యవస్థకు ఆటంకం కలుగుతున్నదని ఎంపీ రవిచంద్ర చెప్పారు.సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను మరింత బలోపేతం చేయడం. మెరుగైన పాలన, ఆర్థిక సహాయం, సాంకేతిక నవీకరణల ద్వారా ఈ అంతరాన్ని పూరించవచ్చని ఎంపీ వద్దిరాజు వివరించారు. క్లెయిమ్ చేయని డిపాజిట్ల సమస్య మరొక ఆందోళన కలిగించే అంశమన్నారు.మార్చి 2024 నాటికి, క్లెయిమ్ చేయని బ్యాంకుల్లో డిపాజిట్లు 78,213 కోట్లకు పెరిగాయని,ఇది గత సంవత్సరం కంటే 26% పెరుగుదలగా నమోదయ్యిందన్నారు. ఐఈపీఎఫ్ కు క్లెయిమ్ చేయని నిధులను బదిలీ చేయడానికి బిల్లులోని నిబంధనలు సరైన చర్యలో ఒక అడుగు అని ఆయన ప్రశంసించారు. ఏంఏస్ఎంఈలు మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటివని, ఇవి ఉపాధి కల్పన, జీడీపీ వృద్ధికి కీలకమైనవి అయినప్పటికీ, తరచుగా యాక్సెస్ చేయడంలో ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వస్తుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.క్రెడిట్‌ను మరింత మెరుగుపరచడానికి ప్రభుత్వం బ్యాంకులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ప్రభుత్వం బ్యాంకులను అధునాతన సైబర్ భద్రతలో పెట్టుబడి పెట్టాలని ఆదేశించాలని ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు. మోసాలను గుర్తించే వ్యవస్థలు,ఇందులో కృత్రిమ మేధస్సును స్వీకరి ంచడం ద్వారా సరైన సమయంలో ప్రమాదాలను గుర్తించడానికి, తగ్గించడానికి వీలవుతుందన్నారు. ప్రజా అవగాహన, ఆన్‌లైన్ మోసాలు, సురక్షిత బ్యాంకింగ్ గురించి పౌరులకు అవగాహన కల్పించడానికి ప్రచారాలను కూడా ప్రారంభిం చాలని సూచించారు. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లోని సహకార బ్యాంకులకు గ్రామీణ ప్రాంతాల్లో వారి పరిధిని విస్తరించడానికి ఆర్థిక సాంకేతిక సహాయం అందించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. డిజిటల్ బ్యాంకింగ్ టెక్నాల జీలను స్వీకరించడానికి, శిక్షణా కార్యక్రమాలను అందించడానికి ప్రోత్సాహకాలు సిబ్బంది కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవడానికి. ప్రభుత్వం, బ్యాంకులు రుణ లభ్యతను మెరుగు పరచడానికి కలిసి పనిచేయాలని ఎంపీ రవిచంద్ర సలహా ఇచ్చారు. బ్యాంకింగ్ రంగం విజయాన్ని నిర్ధారించడానికి డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్స హించడం చాలా ముఖ్యమన్నారు.గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాలలో ప్రచారాలను ప్రారంభించడం ఇందులో ఉందని, డిజిటల్ బ్యాంకింగ్ ప్రయోజ నాలు, నష్టాల గురించి పౌరులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం ఈ బిల్లులోని నిబంధనలు, ముఖ్యంగా సహకార బ్యాంకులకు సంబంధించినవి, క్లెయిమ్ చేయని డిపాజిట్లు, ఆర్థిక చేరిక, అమలును సమర్థవంతంగా ఆర్బీఐ రాష్ట్రాల మధ్య మరింత సమన్వయం అవసరమని ఎంపీ వద్దిరాజు చెప్పారు. బ్యాంకింగ్ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు తాను చేసిన సూచనలు,సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఎంపీ వద్దిరాజు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ



**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో బుధవారం సాయంత్రం భేటీ అయ్యారు.తమ తెలంగాణలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు పామాయిల్ (ఆయిల్ ఫాం) తోటల సాగుకు అనువైన, సారవంతమైనవని ఎంపీ రవిచంద్ర కేంద్ర మంత్రికి వివరించారు.ఈ జిల్లాలలో పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎంపీ రవిచంద్ర మంత్రి చౌహాన్ దృష్టికి తెచ్చారు.నాసిరకమైన విత్తనాలు,నర్సరీలలో నెలకొన్న అవినీతి, వ్యవసాయ,ఉద్యానవన అధికారుల నుంచి సరైన మార్గనిర్దేశం లేని కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎంపీ వద్దిరాజు కేంద్ర మంత్రి శివరాజ్ కు వివరించారు.రైతులు తాము పెట్టుబడి కూడా తిరిగి పొందలేని పరిస్థితి నెలకొందని చెప్పారు.కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి తగు ఆదేశాలిచ్చి నాణ్యమైన విత్తనాలు,ప్రోత్సాహకాలు అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుని ఆయిల్ ఫాం రైతులను ఆదుకోవలసిందిగా ఎంపీ వద్దిరాజు మంత్రి చౌహాన్ కు వినతిపత్రం సమర్పించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి తన శాఖ ఉన్నతాధికారులకు తగు ఆదేశాలిచ్చారు.

## తెలంగాణలో యాభై శాతం మంది రైతులకు అందని రుణమాఫీ

- ఎంపీ వద్దిరాజు ప్రసంగానికి మంత్రి నిర్మలా సీతారామన్ స్పందన



**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రసంగానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు.ఎంపీ రవిచంద్ర బుధవారం రాజ్యసభలో బడ్జెట్ పై జరిగిన చర్చ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతుల లక్ష రూపాయల రుణాలను ఏక మొత్తంలో మాఫీ చేసి వ్యవసాయ రంగాన్ని గొప్పగా అభివృద్ధి చేశారని వివరించారు.ఈ సందర్భంగా సభలో ఉన్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ, కేసీఆర్ పాలనలో రైతులు, వ్యవసాయ రంగానికి మేలు జరిగిన మాట నిజమేనన్నారు.అయితే, కాంగ్రెస్ 2008, 2009 సంవత్సరాలలో రైతు రుణ మాఫీ గురించి హామీలిచ్చి తీరా అధికారంలోకి వచ్చాక నెరవేర్చలేదన్నారు. అదేవిధంగా 2023లో కాంగ్రెస్ 2లక్షల రుణ మాఫీ అంటూ ఊదరగొట్టి ఎన్నికలలో లబ్ధిపొందదని విమర్శించారు. అరకొరగా,కొద్ది మందికి మాత్రమే రుణాలు మాఫీ అయ్యాయని,చాలా వరకు కాగితాలకే పరిమితం కావడం జరిగిందన్నారు.దీంతో, రైతులు బ్యాంకుల నుంచి తిరిగి రుణాలు పొందలేని పరిస్థితులు నెలకొన్నాయని, తమ ప్రభుత్వం మాత్రం ఏటా 6వేల చొప్పున నేరుగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నదని నిర్మలా సీతారామన్ చెప్పారు.

## నిబంధనలకు విరుద్ధంగా ప్రెస్ క్లబ్ నిర్వహణ

- **జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కు టీడబ్ల్యూజేఎఫ్ వినతి**
- **చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన కలెక్టర్**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

నిబంధనలకు విరుద్ధంగా ఖమ్మం జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ నిర్వహణ కొనసాగుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కు వినతిపత్రం సమర్పించింది. ఐడీవోసీలో కలెక్టర్ ను బుధవారం కలిసి టీడబ్ల్యూజేఎఫ్ నేతలు వినతిపత్రం సమర్పించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ప్రెస్ క్లబ్ నిర్వహణలో చోటు చేసుకుంటున్న లోపాలను సరి చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని వినతిపత్రంలో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రెస్ క్లబ్ ను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి లెక్కాపత్రం లేకుండా... ఆడిటింగ్ లు జరపకుండా దీనిని అడ్డగోలు వేదికగా మార్చారని ఫిర్యాదు చేశారు. ప్రెస్‌క్లబ్‌లో జవాబుదారీ తనం లోపించిందన్నారు. ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ రుసుం వసూళ్లలో అనేక లోటుపాట్లు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కాబట్టి ఆడిటింగ్ చేయించి...ప్రభుత్వ అధికారి ద్వారా పర్యవేక్షణ చేయించాలని కోరారు. ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు ఇచ్చి ప్రభుత్వ అధికారి ద్వారా ఎన్నిక నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అప్పటి వరకూ అడ్ హక్ కమిటీని ఏర్పాటు చేసి ఇకనైనా ప్రెస్ క్లబ్ నిర్వహణ సవ్యంగా సాగేలా చూడాలని కోరారు. ప్రెస్ క్లబ్ ఆడిటింగ్ లోపాల పైనా ప్రభుత్వ అధికారి ద్వారా విచారణ చేయించాలని విన్నవించడంతో ఈ మేరకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, వేగినాటి మాధవరావు, మానుకొండ రవికిరణ్, షేక్ జానీపాష, సుభాని, మేగా దేవేందర్, అర్షద్, యాకుబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక యుటిఎఫ్ భవన్ నందు బుధవారం నాడు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనైనది. ప్రజలందరూ ఐకమత్యంతో, సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని, మత సామరస్యాన్ని కాపాడాలని, అన్ని మతాల ప్రజలు పరస్పర సహకారంతో , గౌరవభావంతో మెలగాలని , పేదలకు సహాయం చేయాలని ఈ సందర్భంగా టియస్ యుటియఫ్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ప్రజలందరూ సామాజికంగా,ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మన రాష్ట్రం ,దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడి అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ముస్లిం సోదర సోదరీమణులందరికీ టియస్ యుటియఫ్ జిల్లా కమిటీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు షేక్.రంజాన్, పారుపల్లి. నాగేశ్వరరావు, జి.వి.నాగమల్లే శ్వరరావు, బుర్రి.వెంకన్న, వల్లంకొండ.రాంబాబు, బాణోత్.రాందాస్, ఉద్దండ్ షరీఫ్, సురేష్, సర్వర్, నవాబ్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను స్వాగతిస్తున్నాం...

- **దీని వల్ల ఖర్చు సమయం ఆదా అవుతుంది**
- **అధికారులందరూ పరిపాలనపై దృష్టి పెట్టే అవకాశం ఉంది**
- **మిగులు డబ్బుతో అనేక ప్రాంతాలను అభివృద్ధి చేయొచ్చు**
- **నాయకులందరూ గ్రామ పర్యటన తప్పక చేయాలి**
- **బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.**



**పాలేరు, కెరటం న్యూస్ ప్రతినిధి**

వన్ నేషన్, వన్ ఎలక్షన్ విధానం దేశ సమగ్రతను కాపాడే ప్రగతిశీల ఆలోచనగా భారతీయ జనతా పార్టీ భావిస్తోందని, ఈ విధానం అమలులోకి వస్తే అధికారి వ్యవస్థ పాలనపరమైన అంశాలపై పూర్తిగా కేంద్రీకృతమై పనిచేయగలుగుతుందని, ఇక ఎన్నికల వల్ల కలిగే వృధా ఖర్చు ఆదా చేసి దేశ అభివృద్ధికి వినియోగించవచ్చని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. బుధవారం పాలేరు బి వి ఆర్ ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షులు పుణ్యావతి అధ్యక్షతన జరిగిన మండల కార్యశాలకు ముఖ్యఅతిథిగా లో వన్ నేషన్, వన్ ఎలక్షన్ అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “దేశంలో ఏటా ఏదో ఒక ప్రాంతంలో ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. దీనివల్ల పరిపాలన క్షీణిస్తుందనే అపోహ కలుగుతోంది. అధికారులంతా ఎన్నికల నిర్వహణ, వ్యూహాలు, భద్రతా చర్యలపై కేంద్రీకృతమవుతారు. అయితే, ఒకే సమయంలో ఎన్నికలు జరిగితే అధికారి వ్యవస్థపై భారం తగ్గుతుంది. తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన పాలన సాధ్యమవుతుంది. దేశ అభివృద్ధికి మరింత ఎక్కువగా నిధులు వెచ్చించవచ్చు” అని వివరించారు.

**పార్టీ బలోపేతానికి నాయకుల కృషి కీలకం**

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త గ్రామ స్థాయిలో కార్యకలాపాలు చేపట్టాలని, ప్రజల మధ్యకి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించాలని కోటేశ్వరరావు సూచించారు. “పార్టీని నమ్మి పనిచేస్తున్న కార్యకర్తలు భవిష్యత్తులో గొప్ప నాయకులుగా ఎదగడం అనివార్యం. మేము కార్యకర్తల పట్ల కృతజ్ఞతతో ఉంటాం. పార్టీలో ప్రజల విశ్వాసాన్ని పెంచేందుకు ప్రతి నాయకుడు మూడు గ్రామాల్లో తప్పనిసరిగా పర్యటించాలి” అని స్పష్టం చేశారు.

**గ్రామ స్థాయిలో పార్టీ విస్తరణపై దృష్టి**

పార్టీ కార్యాచరణను మరింత దృఢతరం చేయడానికి మండల అధ్యక్షులు ఎక్కువ సమయం కేటాయించాలని ఆయన కోరారు. బూత్ స్థాయిలోనూ పార్టీ శక్తిని విస్తరించాలని, గ్రామాల్లో నేతలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కారం చేయాలని సూచించారు. “ఇటీవల పార్టీకి దూరంగా ఉన్న నాయకులను మళ్లీ చురుకుగా మెలగించే బాధ్యత మండల నాయకులదే. అభిప్రాయ భేదాలు, స్వార్థాలను పక్కన పెట్టి, పార్టీని మరింత బలోపేతం చేయడమే అందరి లక్ష్యంగా ఉండాలి” అని సూచించారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను సాధించేందుకు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. “ప్రతి నాయకుడు గ్రామ స్థాయిలో ప్రజలను కలవాలి. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలి. ఎన్నికలు రాగానే కాదు, ఎప్పుడూ ప్రజలతో మమేకమవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి” అని అన్నారు.ఈ సందర్భంగా పిలుపునిచ్చారు నూతనంగా నియమించిన జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరావు ను కుసుమంచి మండల కమిటీ తరపున ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నున్నా రవి కుమార్, జిల్లా కార్యదర్శి హాట్య నాయక్ , నల్లగట్టు ప్రవీణ్ కుమార్ , మందడపు సుబ్బారావు, బానోతు రవి రాథోడ్, బజ్జూరు మల్లారెడ్డి, బెల్లం మురళి, ఉపేందర్ రెడ్డి, నరేష్, మహేందర్, వెంకట్ రెడ్డి , మట్ట రాములు, వెంకటేశ్వర్లు అనేకమందిని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# రైతులను విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- **రైతాంగ పోరాటాల ద్వారానే వ్యవసాయ రంగ సమస్యలకు పరిష్కారం : పోతినేని, నున్నా**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఆకర్షితులై ప్రజలు ఓట్లు వేశారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. 2 లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కావడం లేదని, రైతు భరోసా పూర్తిగా అందలేదని, రైతు పండిరచిన పసుపు, మిర్చి, వరి పంటలకు గిట్టుబాటు ధర అందడంలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టాలని, రైతాంగ పోరాటం ద్వారానే వ్యవసాయ రంగ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.సుదర్శన్‌రావు అన్నారు. బుధవారం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన సుందరయ్య భవనంలో జరిగిన సిపిఎం జిల్లా కమిటి మరియు మండల కార్యదర్శుల సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, దేశంలో నూటికి 70 శాతం మంది రైతులు వ్యవసాయం మీద ఆధారపడ్డారని, వారికి సరైన సదుపాయాలు కల్పించలేకపోవడంతో పండిరచిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. రైతులను ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను విస్మరించాయని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ప్రతిరోజూ దాదాపు



36 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే అందుకు కారణం ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానాలేనన్నారు. దేశంలో ఎన్నో జీవ నదులున్నప్పటికీ ఎందుకు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రపంచ దేశాల్లో వ్యవసాయ రంగానికి సబ్సిడీలిచ్చి ప్రోత్సహిస్తుంటే మోడీ ప్రభుత్వం మాత్రం సబ్సిడీలు ఇవ్వకుండా అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వం సాగునీటి కోసం ఏ ఒక్క ప్రాజెక్టును కూడా సంపూర్ణంగా నిర్మించలేకపోయారని ఎద్దేవా చేశారు. మోడీ ప్రభుత్వంతో వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. మిర్చికి క్వింటాకు 25 వేలు చొప్పున గిట్టుబాటు ధర కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరకొర మద్దతు ధర ప్రకటించి మిర్చి రైతులకు తీవ్రం అన్యాయం చేశారన్నారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో మిర్చి పండిరచిన రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలను చూసి కూడా చూడనట్లు గుడ్డివాడిలాగా నటిస్తుందని విమర్శించారు. అందువల్ల మిర్చి రైతుల విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని అన్నారు.పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు రుణమాఫీ చేయటం లేదని, రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని నున్నా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రూపాయల రుణమాఫీ సంపూర్ణంగా చేయకుండా రుణమాఫీ పూర్తి అయిందని అసెంబ్లీలో ప్రకటించడం మోసపూరిత చర్య అని నున్నా విమర్శించారు. ఎన్నికల సందర్భంగా రైతుకు బ్యాంకులో ఎంత అప్పు ఉన్నా 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, నేడు 2 లక్షల రూపాయల పైన అప్పు ఉన్న రైతులకు రుణమాఫీ చేయడం లేదని విమర్శించారు. 2 లక్షల రుణమాఫీ ఎలాంటి మినహాయింపు లేకుండా పూర్తి చేయాలని కోరారు. జిల్లాలో ఇటీవల 6గురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ఇటీవల తెలంగాణ జిల్లాల్లో వడగళ్ళ వానతో తీవ్రంగా పంట నష్టం జరిగిందని, ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. 6 గ్యారెంటీల పథకం అమలుపైన, స్థానిక సమస్యలపైన సిపిఎం ఆధ్వర్యంలో ఏప్రిల్ నెలలో నిర్వహించే ఇంటింటి సర్వేలు, ఆందోళనలు, పోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, భూక్యా వీరభద్రం, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, జిల్లా కమిటి సభ్యులు, మండల కార్యదర్శులు హాజరయ్యారు.

# రైతుల న్యాయమైన డిమాండ్ల కోసం సమరశంఖం

- 28 కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద రైతు సత్యాగ్రహ దీక్ష
- ఆరు క్యారెంటీలు అమలు చేసేదాకా ఉద్యమం ఆగదు
- రైతు దీక్ష కోసం సన్నాహక సమావేశం
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రైతుల న్యాయమైన డిమాండ్ల కోసం భాజపా నిరంతరం పోరాడుతూనే ఉంటుందని భాజపా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూనే ఉంటామని వారన్నారు. బుధవారం నాడు ఖమ్మంలో పార్టీ కార్యాలయంలో రైతు సత్యాగ్రహ దీక్ష కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఖమ్మం జిల్లాలో రైతు సంక్షేమాన్ని కాంక్షిస్తూ, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు రైతు సత్యాగ్రహ దీక్షలు చేపట్టాలని భారతీయ కిసాన్



మోర్చా నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఈనెల 28 వ తేదీన కలెక్టరేట్ వద్ద రైతు దీక్ష చేపడుతున్న వారు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతులు దీక్షకు దిగనున్నారని తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు.
రైతుల ప్రధాన డిమాండ్లు. రైతుల రుణ మాఫీ- ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలరుణమాఫీ నిర్దిష్ట ఆంక్షలు లేకుండా తక్షణమే అమలు చేయాలని డిమాండ్. రైతు భరోసా సహాయం - ప్రతి ఎకరాకు 15,000 రూపాయలు ఖరీఫ్, రబీ కలిపి అందించాలని విజ్ఞప్తి. కౌలు రైతులకు -వారికీ ప్రతి సంవత్సరం రూ. 15,000 ఆర్థిక సహాయం అందించాలి. పంటల బీమా- తెలంగాణలో ప్రధానమంత్రి పంటల బీమా యోజన తక్షణమే అమలు చేయాలి. పంట నష్టపరిహారం -విపత్తుల వల్ల పంట నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలి.
వరికి బోనస్ - కోరిన ధర రాకపోతే కనీసం క్వింటాలకు రూ. 500 బోనస్ అందించాలి.
రైతు కూలీలకు మద్దతు-పంట సాగు పనుల్లో ఉన్న కూలీలకు ఒక్కొక్కరికి రూ. 12,000 మద్దతుగా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.
అన్ని ప్రాంతాల రైతులు తమ పరిపూర్ణ హక్కుల సాధనకు సిద్ధం కావాలని, ఈ దీక్షల ద్వారా ప్రభుత్వాన్ని శాశ్వత పరిష్కార చర్యలకు ఒప్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.
ఈ దీక్షలు రైతాంగ భవితవ్యానికి కీలక మలుపు తిరిగే అవకాశం కల్పిస్తాయని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే మరింత తీవ్రమైన ఆందోళనకు సిద్ధమవ్వాల్సి వస్తుందని నేతలు హెచ్చరించారు. రైతు సంక్షేమం కోసం చేపట్టిన ఈ ఉద్యమానికి అన్ని వర్గాల మద్దతు అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ చిలుకూరు రమేష్ , ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రాష్ట్ర నాయకులు గుత్తా వెంకటేశ్వరావు, జిల్లా నాయకులు శ్యాంసుందర్, ఎల్లారావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే నెరవేర్చాలి

- రైతులకు మార్కుఫైడ్ కేంద్రాలను ప్రారంభించాలి.
- తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమంలో
- సిపిఎం డివిజన కార్యదర్శి మడిపల్లి గోపాలరావు

**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే నెరవేర్చాలని సిపిఎం డివిజన కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక నెరవేర్చలేని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత . ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒక్కటి కూడా అమలు చేయకపోగా గత ప్రభుత్వం ఖజానా మొత్తం ఖాళీ చేసి పోయిందని సంపద సృష్టించి ప్రజలకు పెంచాలి అంటే నిధులు సరిపోవటం లేదని కేసీఆర్ చేసిన అప్పులే తీర్చడానికి వచ్చిన నిధులు సరిపోతున్నాయని కలబోలు కబుర్లు చెబుతున్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ నేటి వరకు కూడా పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు అధికారంలోకి రాగానే వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని తప్పుడు వాగ్దానాలు చేశారన్నారు అంతే కాకుండా ఐదు ఎకరాల లోపల రైతు భరోసా ఎకరానికి 10,000 వేస్తామన్నారు నేటి వరకు కూడా అది మొదలుపెట్టలేకపోవడం, మహిళలకు 2500,నిరుద్యోగుల భృతి, ఉపాదా మీ కూలీలకు 12500 ఏడాదికి. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక అబద్ధాలు చెప్పి అధికారం దక్కించుకున్న తర్వాత ఈ హామీలు నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను






వెంటనే అమలు చేయాలని లేకుంటే మండల వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేయాల్సి వస్తుందని ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు చింతకాని తాసిల్దార్ కు వినపత్రం అందించి 12 రకాల డిమాండ్లను తాసిల్దార్ అందించారు ఇందులో రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరగా తాసిల్దార్ అనంతరాజు జాయింట్ కలెక్టర్కు తో సెలవానిలో మాట్లాడగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనుమతి ఇచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘం మాజీ రాష్ట్ర నాయకులు మునికుంట్ల సుబ్బారావు, వందనం మాజీ సర్పంచ్ సిపిఎం సీనియర్ నాయకులు రాఘవరెడ్డి సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు, మండల కమిటీ సభ్యులు మద్దిని బసవయ్య మడిపల్లి కిరణ్ బాబు నాన్నక కృష్ణమూర్తి గడ్డం రమణ లింగం కోటేశ్వరరావ మాదిని రవి నక్కన బోయిన శాంతారావు పాల్గొన్నారు.

# తులం బంగారం జాడెక్కడ..?

- శాసనమండలిలో బీఆర్ఎస్ నిరసన



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నేతలు ఇచ్చిన తులం బంగారం హామీని అటకెక్కించిందంటూ శాసనమండలి ఆవరణలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసన జ్వాలలు చెలరేగాయి. హామీల అమలు కోసం వినూత్న తరహాలో ప్రభుత్వంపై ఒత్తిడి చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద తులం బంగారం ఇచ్చే హామీని అమలు చేయాలని వినూత్నంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే తులం బంగారం ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బంగారు కడ్డీలను పోలిన వాటిని ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇప్పటివరకు పెళ్లయిన వారికి కూడా తులం బంగారం ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ ఎమ్మెల్సీల డిమాండ్ చేశారు. తులం బంగారం కోసం ఎదురుచూస్తున్న ఆడపిల్లల తల్లిదండ్రులకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ&శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి, ఎమ్మెల్సీ& ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తకెళ్లపల్లి రవీందర్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ వాణి దేవి పాల్గొన్నారు.

## ఘనంగా గొడ్డేటి మాధవరావు జన్మదిన వేడుకలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బిఆర్ఎస్ పార్టీ మరియు బీసీ సంఘం నాయకులు గొడ్డేటి మాధవరావు జన్మదినం సంధర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తదితరులు ఫోన్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం సాయంత్రం జూబ్లీపురా లో మాజీ ఎంపీ నామ క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ ఆధ్వర్యంలో మాధవరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరావు తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మాధవరావు ను శాలువ తో సన్మానించారు. ఆయన ప్రజా సేవలో చేసిన కృషిని కొనియాడుతూ, మరింత ప్రజాసేవా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నిత్యం ప్రజా సేవలో ఉంటూ బీసీ వర్గాల అభివృద్ధికి పాటుపడాలని ఆయనకు సూచించారు. మాధవరావు పుట్టిన రోజు సందర్భంగా వాకాదని కోటేశ్వరరావు, వేజెండ్ల సురేష్ లతో పాటు నామ సేవ సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, రేగళ్ల ప్రసాద్ లు మాధవరావుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు తో పాటు యువజన నాయకులు ఎండి షారుఖ్ అర్షాద్, వేణు, ననాబాల హరీష్, గుంటి రాజు, మానస్, ఈశ్వర్, రమణ, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాధవరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజాసేవలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.